మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక · ఇది జనం గొంతుక

08.04.2025
మంగళవారం Tuesday

సంపుటి (Volume): 09
సంచిక (Issue) : 355

పేజీలు : 8
Pages : 8

Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## ఆర్‌సీబీ ఉత్కంఠ విజయం

కృనాల్ నాలుగు వికెట్లతో విజృంభణ

కోహ్లీ, రజత్ హాఫ్ సెంచరీలు



07

## మరోమారు కేంద్రం వాతలు

గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు

పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం





03

దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ కేంద్రం కీలక నిర్ణ యం తీసుకుంది. గృహావసరాలకు వినియోగించే 14 కిలోల ఎల్పీజీ గ్యా స్ సిలిండర్ ధరను భారీగా పెంచింది. ఒక్కో సిలిండర్‌పై 50 రూపాయలు పెంచుతున్నట్లు కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ వెల్లడించారు. పెరిగిన ధరలు ఉజ్వల పథకం, సాధారణ వినియోగదారులకు వర్తింపజేస్తున్నట్లు వివరించారు. సాధారణ సిలిండర్ ధర 803 రూపాయల నుంచి 853 రూపాయల కు పెరగనుందని చెప్పారు. భారత్‌లో వంటగ్యాస్ ధరలు కూడా మధ్యస్థంగానే ఉన్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.

## ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్ ఆఫర్





02



# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్

హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

పోలీసులను ఆదేశించిన డిప్యూటీ సిఎం భట్టి

టీచర్స్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ

**హైదరాబాద్, జనతా న్యూస్:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే

మిగతా 2 లో

## నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు

ఏఐతో వీడియోలు అని అబద్ధాలు చెబుతున్నారు : బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్

02



వారందరూ ఆర్ఎస్ఎస్‌లోకి రావొచ్చు

- భారతమాతను గౌరవించే వారికి ఆర్ఎస్‌లో చోటు
- వారణాసిలో మోహన్ భగవత్ స్పష్టం

02

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్





## మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె

## టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నోటీసులు

**హైదరాబాద్, జనతా న్యూస్:** ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. చర్చలు విఫలం కావడంతో ఆర్టీసీ కార్మికులు సమ్మె దిగుతామని నోటీసు ఇచ్చారు. మే 6 అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు జేఏసీ నేతలు నోటీసులిచ్చారు. మే 7న మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపిం. ఇవాళ్టి వరకు కూడా ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలు అందలేదు.. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మిగతా 2 లో



## సింగపూర్‌తో కలిసి పనిచేస్తాం

- ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు
- సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

02

## మహిళలపై లైంగిక వేధింపులు సర్వసాధారణం

హోంమంత్రి పరమేశ్వర వివాదాస్పద వ్యాఖ్యలు



లైంగిక వేధింపుల విషయంలో కర్ణాటక హెూంమంత్రి జి. పరమేశ్వర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల బెంగళూరులో ఓ యువతిపై లైంగిక దాడి జరిగిన విషయంపై మాట్లాడుతూ.. బెంగళూరు వంటి పెద్దపెద్ద నగరాలలోని వీధుల్లో మహిళలపై ఇటువంటి ఘటనలు తరచుగా జరుగుతుంటాయని ఆయన అన్నారు.

02



02

## యువతిపై లైంగికదాడికి యత్నం

ప్రతిఘటించి తప్పించుకున్న యువతి



## లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

- పదివేల ఎకరాలు అమ్మి ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం చేయని బిజెపి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

03

## అవును నేను కుక్కనే..

- కెసిఆర్‌కు విశ్వాసమైన కుక్కను
- కడియం వ్యాఖ్యలపై మండిపడ్డ పల్లా



03

## కంచ గచ్చిబౌలి భూ వివాదంపై 24కు విచారణ వాయిదా

**హైదరాబాద్, ఏప్రిల్7 :** హెచ్‌సీయూ భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యులేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. ఈనెల 9,10, 11న గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు

## నూతన ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారం

**మరోరోజు ప్రమాణస్వీకారం చేయనున్న దాసోజు**

**హైదరాబాద్, ఏప్రిల్7:** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలచేత సోమవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీపాల్‌రెడ్డి, శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, మల్కా కొమురయ్య, అంజి రెడ్డి తదితరులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్‌బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అయితే బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైనా దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్‌ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం బీజేపీ ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీగా గెలిచినందుకు సంతోషంగా ఉందన్నారు. పార్టీ నాయకత్వానికి, గెలిపించిన ప్రతి కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. హెచ్‌సీయూ భూములు అమ్మాలని ప్రభుత్వం చూస్తోందని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య మాట్లాడుతూ.. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర నాయకత్వానికి, కేంద్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు.

## యువతిపై లైంగికదాడికి యత్నం

**ప్రతిఘటించి తప్పించుకున్న యువతి**



**హైదరాబాద్, ఏప్రిల్7 :** నగరంలో రోజురోజుకూ అమ్మాయిలపై అఘాయిత్యాలు పెరిగిపోతు న్నాయి. బయటకు వెళ్లిన వారు జాగ్రత్తగా ఇంటికి ఇస్తారా అనే సందేహం తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళలను కలిగిస్తోంది. ఈనేపథ్యంలోనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దుండగులు యువతిపై లైంగికదాడికి యత్నం చేశాడు. కానీ, యువతి మాత్రం భయపడిపోకుండా తనను తాను రక్షించుకునేందుకు కీచకులతో పోరాడింది. అయితే యువతి కూడా ఎక్కడా తగ్గకుండా వారితో ధైర్యంగా పోరాడింది. కామాంధుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించింది. ఒక్కసారిగా దుండగులు మీదకు రావడంతో వారిని అడ్డుకునేందుకు అక్కడే ఉన్న రాళ్లతో దాడి చేసి తప్పించునేందుకు ప్రయత్నించింది. చివరకు ఆ దుండగుల బారి నుంచి ఎలాగోలా తప్పించుకుని వెంటనే మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మధ్య కాలంలో రైల్వేస్టేషన్ సమీప ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయంటూ పలు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో భద్రత పెంచాలంటూ పలు డిమాండ్‌లు వ్యక్తమవుతున్నాయి.

## విచారణకు హాజరైన ప్రభాకర్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 7:** రాష్ట్రంలో ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే భానుడు ప్రతాపం చూపుతుండడంతో బెంబేలెత్తిపోతున్నారు. ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటేను జంకుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాగల మూడునాలుగు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ మధ్య బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. రాగల 24గంటల్లో బంగాళాఖాతంలో వాయువ్య దిశగా పయనించనున్నది. అనంతరం 48గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇవాళ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. మంగళవారం, బుధవారాల్లో రాష్ట్రంలో పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఈ నెల 13 వరకు రాష్ట్రంలో పలుచోట్ల అక్కడక్కడ వానలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా,



జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ– ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

### నేను ఎక్కడా ఫేక్ వీడియో సర్క్యులేట్ చేయలేదు : మన్నె క్రిశాంక్

**హైదరాబాద్, ఏప్రిల్ 7:** కాంగ్రెస్ డ్యామేజ్ కంట్రోల్ చేయడం ప్రారంభించిందని బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ తెలిపారు. తాను చేసిన పోస్టుల్లో ఎక్కడా కూడా ఏఐని వాడలేదని స్పష్టం చేశారు. ఇటీవల హెచ్‌సీయూ విడుదల చేసిన ఫొటోలు, వీడియోలు అన్నీ వాస్తవమే అని పేర్కొన్నారు. దీనిపై న్యాయపరం గా ఎదుర్కొంటామని చెప్పారు. జింకలు చనిపోవడానికి కారణమెవరు? ఆ చెట్లను నరకడానికి కారణం ఎవరని మన్నె క్రిశాంక్ ప్రశ్నించా రు. వీటికి కారణం ఎవరైనా వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ జింకలు లేవని అందరితో వీడియోలు పెట్టిస్తున్నారని.. ఒక్కొక్కరికీ 20 వేలు ఇచ్చి రీల్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు.

## ఉపాధ్యాయుడి ప్రాణాలు తీసిన ధూమపానం



**కోదాడ, ఏప్రిల్ 7:** ధూమపానం ఓ ఉపాధ్యాయుడి ప్రాణాలు హరించింది. మద్యం మత్తులో సిగరెట్ వెలిగించిన ఓ ఉపాధ్యాయుడు దానిని ఆర్పివేయకుండా అలాగే నిద్రలోకి జారుకున్నాడు. దీంతో సిగరెట్ వల్ల మంటలు చెలరేగి ఆ ఉపాధ్యాయుడి సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగలి తండాకు చెందిన ధరావత్ బాలాజీ (52) నడిగూడెం మండలం చెన్నకేశవాపురం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆయన భార్య ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒక్కడే ఉండడంతో మద్యం సేవించారు. సిగరెట్ తాగుతూ మంచంపై ఆరుబయట మంచంపై పడుకున్నారు. మత్తులో నిద్రలోకి జారుకోవడంతో సిగరెట్ మంచం నవారుపై పడి మంటలు చెలరేగాయి. దానికి కూలర్ గాలి తోడవడంతో భారీగా ఎగసిపడ్డాయి. చుట్టుపక్కల ఎవరూ లేకపోవడం, బాలాజీ మద్యం మత్తులో ఉండటంతో శరీరానికి మంటలు అంటుకుని అక్కడికక్కడే మృతిచెందారు. బాలాజీ భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ ఎం. అనిల్‌రెడ్డి తెలిపారు.

## మరోమారు కేంద్రం వాతలు

**గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 7:** పెట్రోల ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మ–రోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరలమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హారిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలండర్ పొందుతున్న లబ్దిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందని పెట్టు–బడిదారులు భావిస్తున్నారు. ఎందుకంటే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.





## ఆర్టీసీ కండక్టర్‌కు సీఎం బంపర్ ఆఫర్

**హైదరాబాద్, ఏప్రిల్ 7:** ఆరు అడుగుల బస్సులో ఏడు అడుగుల పొడవుతో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ ఉద్యోగి అమీన్ అహ్మద్ అన్సారీ గత వారం రోజులుగా నెట్టింట హల్‌చల్ చేస్తున్నాడు. బస్సు ఎత్తుకు మించి పొడవు ఉండటంతో విధులు నిర్వహించడం సవాల్‌గా మారిందని, తరచూ బస్సుల్లో రోజూ సగటున 5 ట్రిప్పుల్లో 10గంటల వరకు ప్రయాణించాల్సి వస్తోందని వాపోయాడు. 195 సెం.మీ. ఎత్తుండే బస్సు లోపల 214 సెం.మీ. పొడవున్న తాను గంటల తరబడి తల వంచి ప్రయాణిస్తుండటం వల్ల మెడ, వెన్నునొప్పి, నిద్రలేమితో హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సి వస్తోందని తన గోడు విన్నవించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అతడికి ఆర్టీసీలోనే మరేదైనా ఉద్యోగం ఇచ్చేలా చూడాలని ప్రయాణికులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ క్రమంలో ఏడడుగుల కండక్టర్ సమస్యపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. అతడికి ఆర్టీసీలోనే వేరే ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ విషయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా తన ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కండక్టర్‌కు వేరే ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను మంత్రి పొన్నం ఆదేశించారు.

## భారతమాతను గౌరవించే వారికి ఆర్ఎస్‌లో చోటు

**వారణాసి,ఏప్రిల్ 7 :** మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు వారసులుగా భావించే వారికి తప్ప, ఆర్ఎస్ఎస్ సంస్థలోకి అందరికి తలుపులు తెరిచి ఉన్నాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్ సంస్థలోకి ప్రవేశం గురించి మాట్లాడుతూ.. మతం, కులం, వర్గం వంటి వాటిని బట్టి ఆరాధన పద్ధతులు మారుతుంటాయి, కానీ సంస్కృతి ఒక్కటే అని, భారతీయులందరికి సంఘ్‌లోకి స్వాగతం అని అన్నారు. వారణాసిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఒక స్వచ్ఛంద సేవకుడు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానం ఇచ్చారు. ముస్లింలను శాఖలోకి తీసుకుంటారా? అని ప్రశ్నించిన సమయంలో, దానికి సమాధానంగా భగవత్ మాట్లాడుతూ.. భారత్ మాతాకీ జై అని చెప్పే, కాషాయ జెండాను గౌరవంగా చూసే వారిందరు ఆర్ఎస్ఎస్‌లోకి రావచ్చని అన్నారు. ఆరాధించే పద్ధతి ఆధారంగా సంఘ్ భావజాలం ఎలాంటి వివక్ష చూపించదని ఆయన అన్నారు.

## లైంగిక వేధింపులు సర్వసాధారణం

**బెంగళూరు,ఏప్రిల్ 7:** కర్ణాటక హోం మంత్రి జి. పరమేశ్వర మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన బెంగళూరు లాంటి పెద్ద నగరంలో వీధిలో ఒక మహిళపై లైంగిక వేధింపులకు గురి కావడం లాంటి ఘటనలు తరచుగా జరుగుతాయని పేర్కొన్నారు. అయితే, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నేను ప్రతిరోజు పోలీసులకు చెబుతునే ఉంటా.. ఇటీవల జరిగిన ఓ ఘటనపై కమిషనర్‌తో చర్చించాను.. ఇక్కడ కొన్ని సంఘటనలు జరిగినప్పుడు ప్రజల దృష్టి వాటి మీదకి మళ్లుతుందన్నారు. కానీ, పోలీసులు 24గంటలు పని చేస్తున్నారు..లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకుంటామన్నారు. అయితే, మంత్రి పరమేశ్వర చేసిన వ్యాఖ్యాలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్ ఇస్తున్నారు. ఏప్రిల్ 3న సుద్దగుంటేపాల్యలోని భారతి లేఅవుట్‌లో నడుస్తున్న ఇద్దరు మహిళల దగ్గరకు వెళ్లిన వ్యక్తి.. వారిలో ఓ మహిళ పట్ల తాకిన తర్వాత అక్కడి నుంచి పారిపోతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ సంఘటనతో ఆశ్చర్యపోయిన ఇద్దరు మహిళలు అక్కడి నుంచి దూరంగా వెళ్ళిపోతున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. కానీ, బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయకపోయినా.. పోలీసులు కేసును సుమోటోగా స్వీకరించి.. సెక్షన్ 354ఇ కింద కేసు నమోదు చేశారు.

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం



- పదివేల ఎకరాలు అమ్మి ఏం చేశారు
- తెలంగాణకు రూపాయి సాయం చేయని బిజెపి
- దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి
- బిజెపి, బిఆర్ఎస్ ఒక్కగూటి పక్షులే
- కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఏప్రిల్ 7:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిందని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మెదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లను ఆమోదించేందుకు కేంద్రాన్ని ఎందుకు అడగటం లేదని అన్నారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించడం లేదా అన్నారు. తెలంగాణ ప్రాజెక్టుల గురించి భాజపా నేతలు ఒక్కసారి కూడా మాట్లాడలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వానిది సవతితల్లి ప్రేమను బిజెపి ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. భారాస, భాజపా మధ్య ఎప్పుడూ రహస్య బంధం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండిది అమిత్ షాకు చెప్పులు తొడిగిన చరిత్ర.. 11ఏండ్లు తెలంగాణకు ఏమి తెచ్చారో కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వైట్ పేపర్ రిలీజ్ చేయండి..

చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. మోడీ, అమిత్ షాలు ఆర్డర్ వేస్తేనే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పని చేస్తారు. కిషన్ రెడ్డి ఒక్క చాన్స్ కావాలని ప్రాధేయపడుతుండు.. తెలంగాణకు ఏమి ఎలగబెట్టారని ఒక్క చాన్స్ అని అడుగుతున్నారు.. మూడుసార్లు మోడీని ప్రధానిని చేస్తే రాష్ట్రానికి ఏమి ఎలగబెట్టారు.. తెలంగాణ ప్రజలు కిషన్ రెడ్డికి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా అవకాశం ఇస్తే ఏమి చేశారు. మూడోసారి కూడా మతం పేరున ఓట్లు అడిగి అధికారంలోకి వచ్చారు.. మెట్రో కోసం ఒక్క రూపాయి తెచ్చిన పాపాన పోలేదన్నారు. మూసి ప్రక్షాళన జరిగి హైదరాబాద్ ప్రజలు బాగుపడటం కిషన్ రెడ్డికి నచ్చదు.. మతతత్వ రాజకీయాలు తెలంగాణ ప్రజలకు నచ్చదు.. అందుకే మీకు ప్రజలు చాన్స్ ఇవ్వరు.. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం కల్ల.. విభజన హామీలు కిషన్ రెడ్డికి, బండి సంజయ్ కి పట్టదు ..అయినా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు పగటి కలలు కంటున్నారు.. కేంద్రం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూడా పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పని చేస్తోందని మండిపడ్డారు. కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపించినా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నం.. పేద వాళ్లకు సన్న బియ్యం ఇస్తున్నం.. మీరు.. మీ బీజేపీ తెలంగాణాకి ఏం చేసిందో... వైట్ పేపర్ రిలీజ్ చేయాలి.. ఏఐసీసీ నడుపుతుందని మాట్లాడు తున్నారు.. అమిత్‌షా, మోదీ పర్మిషన్ లేనిదే బ్రేక్ ఫాస్ట్ కూడా చేయరు.. అమిత్ షా మోదీ చెప్పులు మోయలేదా.. సన్నబియ్యం మేమే ఇస్తున్నాం అని బీజేపీ నాయకులు చెప్తున్నారు.. సన్న బియ్యం కార్యక్రమం బీజేపీ పాలిత అన్నీ రాష్ట్రాల్లో అమలు చేయండి.. బీజేపీకి వితండవాదం అలవాటైందని మహేష్ కుమార్ గౌడ్ విరుచుకుపడ్డారు.

# అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు

## నేడు ఇందిరాపార్క్ వద్ద కవిత దీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 7 :** అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు-చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# అవును నేను కుక్కనే..

## కెసిఆర్‌కు విశ్వాసమైన కుక్కను

## కడియం వ్యాఖ్యలపై మండిపడ్డ పల్లా



**జనగామ,ఏప్రిల్ 7 :** అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాదని మాజీమంత్రి కడియం శ్రీహరికి స్పష్టంచేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సె-టైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలా పనిచేస్తానని తెలిపారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు.

# విధులు బహిష్కరించి రోడ్లపై బైఠాయించిన న్యాయవాదులు

**హైదరాబాద్:** న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టి, న్యాయవాదులకు అండగా రక్షణ చట్టాన్ని తీసుకురావాలని నాంపల్లి, సిటీ సివిల్ కోర్టుతోపాటు సిటీలోని అన్ని కోర్టుల న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి నిరసనలు తెలిపారు. వెంటనే న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టి, రక్షణ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ముజ్తబా అలీ న్యాయవాదిపై పలువురు వ్యక్తులు కత్తితో దాడిచేసి 15 పోట్లు పొడవగా తీవ్రగాయలయ్యాయి. దీంతో వెంటనే అతన్ని గాంధీ దవాఖానకు తరలించగా ప్రస్తుతం సిటీలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ అఘాయిత్యానికి కారణం న్యాయవాది ముజ్తబా అలీ తమ్ముడు దాఖలు చేసిన ఓ కేసులో నిందితుడు అని పోలీసులు తెలిపారు. ముజ్తబా అలీ తమ్ముడు దాఖలు చేసిన కేసులో నిందితుడు పెండింగ్‌లో ఉన్న కేసు రాజీ కోసం ప్రయత్నిస్తుండగా అతను కేసు దాఖలు చేసిన వ్యక్తి ముందుకు రాకపోవడంతో ముజ్తబా అలీని కలువాలని, కేసు రాజీ విషయం గురించి మాట్లాడాలని చెప్పడంతో న్యాయవాది ముజ్తబా అలీ మాట్లాడేందుకు వెళ్లడంతో ఒక్కసారిగా అతనిపై నిందితుడితోపాటు పలువురు కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. దీంతో న్యాయవాదులు ఒక్కసారిగా ఉలిక్కిపడి వారం తిరగకముందే ఇంకో దాడి జరుగడం ఏంటని, ఇలా న్యాయవాదులపై దాడులు జరుగుతుంటే ప్రభుత్వాలు మాత్రం ఛోద్యం చూస్తున్నాయని న్యాయవాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంక ఎంతమంది న్యాయవాదులు ప్రాణాలు పోయక న్యాయవాదుల రక్షణ చట్టం అమలుచేస్తారు? వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అములు చేసి అసెంబ్లీలో బిల్ పాస్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవికిశోర్, మాజీ అధ్యక్షుడు రాజావర్ధన్‌రెడ్డి ధర్నా నిర్వహించి కోర్టు విధులు బహిష్కరించారు.



# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

## మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె

## టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నోటీసులు

**హైదరాబాద్,ఏప్రిల్ 7 :** ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఎసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టిసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్టనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# సింగపూర్‌తో కలసి పనిచేస్తాం

## ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీల ఏర్పాటు

## సింగపూర్ ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు




**హైదరాబాద్,ఏప్రిల్7:** ఫ్యూచర్ సిటీ, యంగ్ ఇండియన్ స్కిల్ యూనివర్సిటీల ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధార్ బాబు అన్నారు. ఇందుకోసం శరవేగంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఈక్రమంలో తెలంగాణ నుంచి రెండు లక్షల మంది ఏఐ ఇంజనీర్లను తయారు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కాన్సులేట్ జనరల్ ఆఫ్ సింగపూర్ ఎడ్గర్ పాంగ్ నేతృత్వంలో ఆ దేశ ప్రతినిధుల బృందం సోమవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. 'ఎమర్జింగ్ టెక్నాలజీస్' కు హబ్‌గా తెలంగాణను మార్చేందుకు తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా శ్రీధర్ బాబు వారికి వివరించారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేలా తెలంగాణ యువతను తీర్చిదిద్దుతామని అన్నారు. టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇతర అంశాల్లో సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నెలకొల్పుతున్న ఫ్యూచర్ సిటీ, యంగ్‌ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ గురించి వివరించారు. ఫ్యూచర్ సిటీలో భాగస్వామ్యమయ్యేందుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ముందుకొచ్చాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతుంది. ఏడాది వ్యవధిలోనే ఐటీ-, హాస్పిటాలిటీ-, ఇతర రంగాలకు చెందిన 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని ఈ సందర్భంగా వారికి వివరించారు. పరిశ్రమల ఏర్పాటును ఒక్క హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా.. వరంగల్, కరీంనగర్ లాంటి నగరాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నాం అని శ్రీధర్‌బాబు వివరించారు.

# మహేశ్వరం హత్య కేసును ఛేదించిన పోలీసులు



**హైదరాబాద్, ఏప్రిల్ 7 :** యాక్సిడెంట్ ముసుగులో జరిగిన హత్య రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో కలకలం రేపుతోంది. భూతగాదాల వివాదంలో శంకరయ్య అనే వ్యక్తిని హత్య చేశారు సోదరులు. పథకం ప్రకారమే హత్య చేసినట్లు గుర్తించిన పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వరసకు అన్నదమ్ములు అయ్యే వ్యక్తుల మధ్య భూ తగాదా హత్యకు దారి తీసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆస్తి కోసం అన్నను హత్య చేసి యాక్సిడెంట్‌గా మలిచే ప్రయత్నం చేశారు, కానీ చివరకు దొరికిపోయారు. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టి చంపారు నిందితులు. 30 ఏళ్లుగా మృతుడు గూడెపు శంకరయ్య, గూడెపు నర్సింగ్‌రావుల మధ్య భూవివాదాలు నడుస్తున్నాయి. ఈ క్రమంలో శంకరయ్యపై గతంలోనూ దాడులకు పాల్పడ్డారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఇరుపక్షాలపై కేసులు కూడా నమోదయ్యాయి. కొద్ది రోజుల క్రితం కోర్టు శంకరయ్యకు అనుకూలంగా కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దీంతో ఆయన సోదరుల్లో ఆగ్రహం కట్ట తెంచుకుంది. శంకరయ్యను ఎలాగైన హత్య చేయాలని ప్లాన్ వేశారు. ఇందుకోసం ప్రశాంత్ అనే వ్యక్తితో డీల్ కుదుర్చుకున్నారు. ప్రశాంత్‌కు ఉన్న 12 లక్షల రూపాయల అప్పు తీర్చడంతో పాటు ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. దీనికి అంగీకరించిన ప్రశాంత్.. ఈ నెల రెండో తేదీన కోల్వకల్ గేట్ దగ్గర బైక్‌పై వెళ్తున్న శంకరయ్యను వెనకాల నుంచి కారుతో ఢీకొట్టాడు. దీంతో శంకరయ్య ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది శంకరయ్య భార్య కమల. ఈ క్రమంలో భిన్న కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్ పరిశీలించి.. చివరకు ఇది ప్రమాదం కాదు, హత్య అని తేల్చారు. ఈ కేసులో కొండని ప్రశాంత్, గూడెపు నర్సింగరావు, గూడెపు శ్రీనివాస్, కార్తీక్, కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేశారు. గూడెపు నర్సింగ్‌రావుకు తనకు సోదరుడి వరసయ్యే గూడెపు శంకరయ్యను కావాలనే హత్య చేయించినట్లు పోలీసులు విచారణలో వెల్లడైంది.




# రాజ్యాంగ పరిధిలో వక్ఫ్ చట్టం !

రాజ్యాంగ ప్రతిని చేతబట్టి..ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్నప్రతిచోటా.. రాజ్యాంగానికి బిజెపి తూట్లు పొడుస్తోందంటూ వ్యాఖ్యానించిన కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ....వక్ఫ్ చట్టంలో రాజ్యాంగ ఉల్లంఘనలపై మాత్రం ఎక్కడా మాట్లాడలేదు. సరికాదా ఇది రాజ్యాంగ వ్యతిరక చర్య అంటూ వక్ఫ్ బిల్లుపై సోనియా పరివారం మాట్లారు. నిజంగా పాత వక్ఫ్ చట్టం ప్రకారం రాజ్యాంగ చర్యలు లేవు. వారు తీసుకున్న నిర్ణయా లను ప్రశ్నించలేం. అందుకే ఇంతకాలం ఇష్టారాజ్యంగా వక్ఫ్ రాజ్యాంగం నడిచింది. ముస్లింల అభివృద్దిని విస్మరించారు. అందుకే దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో వక్ఫ్ చట్టానికి అనుకూలంగా ముస్లింలే ప్రదర్శనలు నిర్వహించారు. మోడీ చర్యలను సమర్థించారు. పార్లమెంటులో సైతం ఓవైసీ తప్ప పలువురు ముస్లిం ప్రజాప్రతినిధులు బిల్లును సమర్థించారు. ఈ క్రమంలో వివిధ దేశాల్లో ఉన్న చట్టాలను పరిశీలించి, వక్ఫ్ చట్టంలో మార్పులను, అదికూడా రాజ్యాంగానికి లోబడి తీసుకుని రావడం ఆహ్వానించదగ్గ విషయం. దీనిని దేశం యావత్తూ ఆమోదించినా, ముస్లిం పెద్దలు అంగీకరించినా,ఓటు బ్యాంక్ రాజకీయాలకు అలవాటు పడిన కాంగ్రెస్ స్కంధావారం మాత్రం తప్పుడపుతూనే ఉంది. చట్టసభలు చట్టాలను చేయవచ్చు, చేయక పోవచ్చు.. కాలానుగుణంగా అవసరాల బట్టి చట్టాలను సవరించవచ్చు. అయితే ఆ పని చేసేటప్పుడు చట్టసభ సభ్యులు అవసరాలు గుర్తించి చర్యలు తీసుకోవాలి. ఇలా రాజ్యాంగాన్ని మనం పలుమార్లు సవరించుకున్నాం. విభజన ఎజెండా అంటూ కాంగ్రెస్, ఓవైసీ తదితరులు చేస్తున్న వాదనలో పసలేదు. ఇందులో ఎదురయ్యే అభ్యంతరాలను భవిష్య దృక్పథంతో పరిష్కరించే సూత్రం అవలంబించడం ద్వారా మోడీ ప్రభుత్వం దార్శనికతను ప్రదర్శించింది. ఇంకా కఠిన నిర్ణయాలు ఉండాలని మహారాష్ట్రకు చెందిన ఓ హిళా ఎంపి డిమాండ్ చేయడం గమనించాలి. అనేక వైవిధ్యాలు కలిగిన భారత్ వంటి దేశంలో సమాజానికి మేలు చేసే విధానాలు అవలంబించడం మంచిది. అయితే దురదృష్టవశాత్తు ఇంతకాలం ఇలాంటి విపరీత పరిణామాలను కాంగ్రెస్ అవలంబించింది. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం చట్టాలను కూడా తమకు అనుకూలంగా మార్చుకున్న తీరును ఎండగట్టాల్సిందే. దేశవ్యాప్తంగా విస్తృత చర్చతోపాటు అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదాలకు దారితీసిన వక్ఫ్ సవరణ బిల్లు 2025 ఎట్టకేలకు పార్లమెంట్ ఆమోదం పొందిన తీరు దార్శనికతను చూపింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ అనగా, ఇస్లాం మతం ప్రకారం మతపరమైన లేదా దాతృత్వ కార్యాల కోసం శాశ్వతంగా అంకితమిచ్చిన ఆస్తుల నిర్వహణ, వాటిని దుర్వినియోగం కాకుండా పరిరక్షించడం, ఆయా ఆస్తులను మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాలకు వినియోగించడం తదితర అజమాయిషీకి సంబంధించిన చట్టం 1995లో తీసుకురావడమైంది. ఇది పూర్తిగా శాశ్వతంగా మతపరమైన ప్రయోజనాల కోసమే ఉద్దేశించబడిందని చెప్పినా తదనంతరం దాని ఫలితాలు పరిశీలిస్తే కొందరికి ఆస్తులు కూడబెట్టేదిగా మారింది. అయితే ఈ చట్టం ఇస్లాం మత విశ్వాసాలను మించిపోయి న్యాయరహిత వక్ఫ్‌బోర్డులుగా మార్చివేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ముస్లింలు మాత్రమే వక్ఫ్‌బోర్డు పాలక వర్గాల్లో సభ్యులుగా ఉంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 40 ప్రకారం ఎక్కడైనా ఏదైనా ఆస్తి వక్ఫ్ ఆస్తి అని నమ్మకం కలిగితే ఆ సమాచారాన్ని సేకరించే అధికారం వక్ఫ్‌బోర్డులకు ఉంటుంది.ఆపై నిర్ణయించే అధికారం కూడా ఉంటుంది. అంతేకాదు ఈ నిర్ణయాలను అమలు చేయాలని సంబంధిత జిల్లా మెజిస్ట్రేట్‌లను ఆదేశించే అధికారం కూడా ఈ బోర్డులకు ఉంటుంది. ఈ అధికారాలు బోర్డులు ఫిర్యాదు దారులుగా, దర్యాప్తు సంస్థలుగా, న్యాయ వ్యవస్థలుగా తయారు చేసింది. ఇది భారతీయ న్యాయ వ్యవస్థ నిబంధనలకు, ఆచరణలకు విరుద్ధంగా ఉంది. ఈ ప్రత్యేక అపరిమిత అధికారాలు దేశంలో అధిక శాతం

మంది ప్రజలకు,ముస్లింలకు, ముస్లిమేతరులకు కూడా ఆందోళన కలిగించేదిగా తయారయ్యింది. తప్పనిసరి గా దీన్ని మార్చవలసిన అవసరం ఉందని గ్రహించిన ప్రభుత్వం కొత్త సవరణ బిల్లును తీసుకుని రావాల్సి వచ్చింది. ఇదేదోఆషామాషీగా చేయలేదు. జెపిసిని నియించారు. సవరనలను స్వాగతించారు. పార్లమెంటు లో సుదీర్ఘ చర్చ తరవాత చట్టంగా మార్చారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పాత చట్టంలోని సెక్షన్ 40ను పూర్తిగా రద్దు చేసింది. ఇప్పుడు కొత్ చట్టం ప్రకారం ఏదైనా ఆస్తి వక్ఫ్‌ఆస్తి అనుకుంటే ప్రభుత్వ ఉన్నతాధికారి ముందు నిరూపించవలసి వస్తుంది. ఇంతకాలం అనేక చోట్ల ఇది వక్ఫ్ ఆస్తి అని ఆస్తులను గుంజుకున్న ఉదాహరణలు కోకొల్లలు. తమిళనాడులో ఇప్పుడు ఓ కేసులో కొంత భూమికి వక్ఫ్ నుంచి విముక్తి కలిగింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డుల వ్యవస్థల విషయంలో అపరిష్కృత విధానాలు కొత్త బిల్లులో చోటుచేసుకున్నాయి. ఇదివరకు చట్టంలో ఈ బోర్డుల్లో ముస్లింలే సభ్యులుగా ఉండేవారు. ఇస్లామిక్ మత విశ్వాసం ప్రకారం అంకితమైన ఆస్తులను పర్యవేక్షించేవారు. ఇప్పుడు కొత్త బిల్లు ప్రకారం ఈ బోర్డుల్లో ముస్లిమేతరులకు కూడా సభ్యులుగా చోటు కల్పించే వీలుంది. దీనివల్ల బోర్డులు మరింత సమర్ధవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. ముస్లిం ప్రార్థనా స్థలాలపై హిందువుల వివాదాలు ఇప్పటికే ముసురుకుంటున్నాయి. వీటిని పరిష్కరించాల్సి ఉంది. ముస్లిం పాలకుల దాడుల వల్ల అనేక హిందూదేవాలయాలు ధ్వంసం అయ్యాయి. ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయి.వాటికి పరిష్కారం దక్కే అవకాశం కూడా వచ్చింది. ప్రతిపాదిత చట్టం ముస్లింల పట్ల వివక్షతను చూపిస్తుందని వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ జావేద్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. అయితే రాజ్యాంగ పరిధిలో చట్టం చేసినందున దీనిని వ్యతిరేకించే అవకాశం ఉండదు.

# మార్కెట్లో మండే మంటలు

- భారీగా నష్టపోయిన సూచీలు
- సెన్సెక్స్ 3వేలు.. నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం




**ముంబై,ఏప్రిల్7 :** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమయ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి. ఇందులో 1,029 స్టాకులు బలంగా కనిపిస్తున్నా.. 1,101 నష్టాల్లో కొనసాగుతున్నాయి. 24 షేర్లు ఒక సంవత్సరం గరిష్ట స్థాయికి, 23 షేర్లు ఒక సంవత్సరం కనిష్టానికి చేరాయి. ప్రస్తుతం నిఫ్టీలో గోద్రెజ్ కన్స్యూమర్, -టె-ంట్ ఫార్మా మాత్రమే లాభాల్లో ఉండగా.. -టె-ంట్, టాటా స్టీల్, టాటా మోటార్స్, ఓఎన్‌జీసీ, హెచ్‌సీఎల్ -టె-క్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, జియో ఫైనాన్స్, హీరో మోటోకార్ప్, అదానీ పోర్ట్స్ భారీగా నష్టాల్లో కొనసాగుతున్నాయి.

# వారణాసిలో దారుణ ఘటన

**బాలిక కిడ్నాప్.. వారంపాటు సామూహిక అత్యాచారం**



**వారణాసి, ఏప్రిల్ 7 :** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 19ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసిన దుండగులు ఆమెపై వారం రోజుల పాటు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కిరాతక ఘటనలో మొత్తం 22 మంది నిందితులు కాగా.. ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వారణాసికి చెందిన బాలిక మార్చి 29న స్నేహితుడి ఇంటికి వెళ్లేందుకు తన ఇంటి నుంచి బయల్దేరింది. గతంలో పలుమార్లు ఇలాగే వెళ్లినా.. సురక్షితంగా ఇంటికి చేరుకొనేది. కానీ, ఆరోజు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏప్రిల్ 4న కిడ్నాపర్లు ఆమెను ఓ రోడ్డులోని కూడలిలో మత్తు మందు ఇచ్చి వదిలి పెట్టగా.. సమీపంలోని తన ఫ్రెండ్ ఇంటికి ఎలాగో చేరుకుంది. దీంతో వారు ఆమెను ఇంటికి చేర్చారు. దీంతో తనపై జరిగిన దారుణాన్ని బాలిక తన తండ్రికి చెప్పడంతో కుటుంబ సభ్యులు ఏప్రిల్ 4న పోలీసులను ఆశ్రయించారు. పలుచోట్లకు తీసుకెళ్లి తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని బాలిక చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అదేరోజు రాత్రి హుకుల్‌గంజ్, లల్లాపుర ప్రాంతాలకు చెందిన పలువురిని అరెస్టు చేశారు. నిందితుల్లో కొందరు మైనర్లు సైతం ఉన్నట్లు సమాచారం. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు.

# దిల్‌సుఖ్ నగర్ పేలుళ్లపై నేడు తీర్పు



**హైదరాబాద్,ఏప్రిల్ 7 :** దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారంతెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# మద్యం అమ్మకాల జోరు

**భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం**



**హైదరాబాద్, ఏప్రిల్ 7:** తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు- సరపరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.

# స్టాక్ మార్కెట్ పెట్టుబడులు అనుకూలం కావు

**మార్కెట్ల కుదేలుపై రాహుల్ వ్యాఖ్య**



**పాట్నా,ఏప్రిల్ 7:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను ప్రకటించిన తర్వాత స్టాక్ మార్కెట్ల పతనంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో కాంగ్రెస్ పక్షనేత రాహుల్ గాంధీ స్పందించారు. స్టాక్ మార్కెట్లో అపరిమిత డబ్బు సంపాదిస్తున్నప్పటికీ, అందరికీ దాని ప్రయోజనం లభించదని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు స్టాక్ మార్కెట్‌లో పతనానికి దారితీశారు. ఇక్కడి ప్రజలలో ఒక శాతం కంటే తక్కువ మంది స్టాక్ మార్కెట్లో తమ డబ్బును పెట్టుబడి పెట్టారు. అంటే స్టాక్ మార్కెట్ మీకు అనువైన స్థలం కాదు. దానిలో అపరిమిత డబ్బు సంపాదిస్తారు. కానీ మీరు దాని ప్రయోజనం పొందలేరుఏప్రిల్ 2న, అధ్యక్షుడు ట్రంప్ స్నేహపూర్వక దేశాలు సహా అమెరికాకు వచ్చే దాదాపు అన్ని దిగుమతులపై రెసిప్రోకల్ టారిఫ్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో మన వస్తువులపై 26 శాతం పన్ను కూడా ఉంది. ఈ చర్య ఇవాళ సోమవారం ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున షేర్ల అమ్మకాలకు దారితీసింది. భారతదేశ బెంచ్‌మార్క్ సెన్సెక్స్ సూచీ ఇంట్రాడే ట్రేడ్‌లో దాదాపు 4,000 పాయింట్లు- పడిపోయింది.

# ఆర్‌టీవీ రవిప్రకాశ్ కేసు వాయిదా

**తదుపరి విచారణ ఈనెల 17కు వాయిదా**

**హైదరాబాద్,ఏప్రిల్ 7:** ఆర్‌టీవీ న్యూస్ నెట్‌వర్క్ ప్రెసిడెంట్, ఎడిటర్ రవిప్రకాశ్‌పై రూ.100 కోట్ల పరువు దావా హైదరాబాద్‌లోని సిటీ సివిల్‌కోర్టులో యూరోఎగ్జిమ్ బ్యాంకు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసు విచారణ సోమవారం హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టులోని 9వ అదనపు చీఫ్ జడ్జి కోర్టులో జరిగింది. అయితే ఈ కేసులో వాది, ప్రతివాది వాదనలు వినిపించాల్సి ఉండగా ఇరు పక్షాల తరుఫునా సిద్ధంగా లేకపోవడంతో విచారణను ఈనెల 17కు వాయిదా వేస్తున్నట్లు కోర్టు సూచించింది. అదేవిధంగా కేసు పరిష్కారం కోసం ఇరువురు కోర్టును అభ్యర్థించగా తదుపరి విచారణలోపు తెలియజేయాలని ఆదేశించింది. ఆర్‌టీవీ రవిప్రకాశ్ జూలై 14, 2024న ప్రసారం చేసిన వీడియోలో తమ బ్యాంకును దొంగఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్‌అని, ఫేక్ బ్యాంకు గ్యారెంటీలు ఇచ్చిందంటూ తీవ్ర ఆరోపణలు చేసినట్లు యూరో ఎగ్జిమ్ బ్యాంకు సిటీ సివిల్ కోర్టులో పరువునష్టం దావా వేసింది తెలిసిందే. అంతర్జాతీయంగా తమ బ్యాంక్‌కు మంచి పేరుందని, అలాంటి తమ బ్యాంకుకు తీవ్ర నష్టం వాటిల్లేవిధంగా ఎలాంటి ధృవీకరణ, నిజ నిర్ధారణ లేకుండా వీడియోలు ప్రచురించి తమ పరువుకు భంగం కలిగేలా వ్యాఖ్యాలు చేసినట్లు పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ పరువుకు భంగం కలిగేలా, తమ బ్యాంకును దొంగబ్యాంకుగా చిత్రీకరించినందుకు రూ.100 కోట్లకు దావా దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఈ కేసులో వాదనలు వినిపించేందుకు విచారణను కోర్టు వాయిదా వేసింది.

## ఉప్పల్ పరిధిలో చైన్ స్నాచింగ్

**హైదరాబాద్,ఏప్రిల్ 7:** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ ఘటన చోటుచేసుకుంది. ఉప్పల్లోని విజయపురి కాలనీలో నివాసముంటున్న విజయలక్ష్మి అనే మహిళ సరస్వతి కాలనీలో ఉదయం 7.30 గంటల ప్రాంతంలో పాలు అమ్మతుంది. బైక్ పై గుర్తుతెలియని వ్యక్తి వచ్చి పాలు కొనుక్కునేలా నటించి మెడలో ఉన్న మూడు తులాల చైన్ లాక్కొని వెళ్ళాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థానానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చైన్ స్నాచర్ చైన్ దొంగిలించే క్రమంలో మహిళకు ముఖానికి స్వల్ప గాయాలయ్యాయి.

## బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలు



కరీంనగర్, జనతా న్యూస్: బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కరీంనగర్ నగర బి ఆర్ ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్ సోమవారం రోజున మానకొండూరు లోని వారి నివాసం లో కలసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణ రావును గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొని మిఠాయిలను తినిపించుకున్నారు. ఈ సందర్భంగా నగర బి ఆర్ అధ్యక్షుడు చల్ల హరి శంకర్ మాట్లాడుతూ.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్ల హరి శంకర్ వెంట కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బండారు వేణు, మానకొండూరు మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్,మండల యూత్ అధ్యక్షులు అడప శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి. సీనియర్ నాయకులు నెల్లి శంకర్, గడ్డం నాగరాజు, మరియు మానకొండూరుకు సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని వడ్లూరు, బేగంపేట గ్రామాలలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ జెండా ఆవిష్కరించి ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వడ్లూరులో పార్టీ గ్రామ శాఖ ఇన్చార్జ్ పులి శ్రీకాంత్ గౌడ్ పార్టీ జెండా ఎగరవేయగా, బేగంపేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు బుర్ర మల్లేశం గౌడ్ గ్రామ నాయకులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుర్ర క్రాంతి కుమార్ గౌడ్, జంగిటి వెంకటరెడ్డి, కొరివి అమర్నాథ్, గంప రవికుమార్, బుర్ర ప్రవీణ్ కుమార్, జక్కం రవి, పైడిపాల మల్లేశం, పల్లె సాయికిరణ్, కొమురయ్య, లచ్చయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన బాలవికాస సంస్థ




జనత న్యూస్ బెజ్జంకి :బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో జలధానం కార్యక్రమంలో భాగంగా చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బాలవికాస సంస్థ కో ఆర్డినేటర్లు మాట్లాడుతూ బాటసారుల దాహార్తి తీర్చేందుకు మ్యాదరి మానస %ఔ/ా% మల్లేశం గార్లు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.సుజాత,బి.సుజాత,వి.సుజాత, బాలవికాస సంస్థ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు




### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనతా న్యూస్: ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉ ండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు. ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 881 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 3 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, 421 మంది పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసేవారికి అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సిహెచ్ నాగేశ్వరరావు జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

### ప్రజావాణి ఫిర్యాదులు :246

కరీంనగర్, జనతా న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లతో కలిసి కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 246 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జనతా న్యూస్:** జిల్లాలో పనిచేస్తున్న సుమారు 2700 పారిశుధ్య కార్మికులందరికీ బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు. మరణించిన ఇద్దరు పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ చెక్కులు పంపిణీ చేశారు. ఇల్లందకుంట మండలం మల్యాల కు చెందిన గురుకొండ రాజబాబు, శ్రీరాముల పల్లెకు చెందిన తిరుపతి మరణించగా వారి కుటుంబ సభ్యులకు పి.ఎం.జె.జె.బి.వై పథకం ద్వారా మంజూరైన రూ.రెండు లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ఎందుకు సంబంధించిన ప్రీమియం గత ఏడాది జిల్లా యంత్రాంగమే చెల్లించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంలో జిల్లా యంత్రాంగం తరపున జిల్లాలోని సుమారు 2700 మంది పారిశుద్ధ్య కార్మికులకు బీమా ప్రీమియం చెల్లించామని గుర్తు చేశారు. కార్మికుల నుండి ఒక్క రూపాయి తీసుకోకుండా సుమారు పది లక్షల రూపాయల వరకు బీమా చెల్లి ప్రీమియం చెల్లించిందని అన్నారు. వివిధ కారణాలవల్ల కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ ఏడాది కూడా కార్మికులందరికీ బీమా ప్రీమియం జిల్లా యంత్రాంగం ద్వారానే చెల్లించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. హెల్త్ క్యాంపులు నిర్వహించి కార్మికులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని, అందరికీ హెల్త్ కార్డులు అందజేయాలని అన్నారు. గతంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపుల ద్వారా కొందరు పారిశుధ్య కార్మికుల్లో టీబీ వ్యాధిని గుర్తించి చికిత్స అందిస్తున్నామని, న్యూట్రిషన్ కిట్టు తో పాటు ప్రతి నెలా వేయి రూపాయలు అందజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ కార్మికులకు రూ.20 లక్షల బీమా ప్రీమియం చెల్లించిన మున్సిపల్ కమిషనర్ ఆయూబ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్, ఆర్డిఓ మహేశ్వర్, యూనిసెఫ్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎల్డీఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రిబేట్ అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకోవాలి: జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి




సిద్ధిపేట, జనతా న్యూస్: ఎల్ఆర్ఎస్ 25 శాతం రిబేట్ అవకాశం ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించినందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను నాదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఎల్ఆర్ఎస్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ గృహ నిర్మాణం, వేసవికాలంలో త్రాగునీరు సరఫరా పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 31 వరకు జిల్లాలో 15 నుంచి 20 శాతం వరకు మాత్రమే ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేశారని, 25% రిబేట్ తో ఏప్రిల్ 31 వరకు ఎల్ఆర్ఎస్ చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందున గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు వారికి ప్రత్యేకంగా ఫోన్ చేయడం మరియు మెసేజ్ పంపించి అవసరమైతే స్థానిక అధికారులు వారి వద్దకు వెళ్లి ఎల్ఆర్ఎస్ పేమెంట్ చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 14వ తేదీ వరకు అవకాశం ఉన్నదని అధిక సంఖ్యలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే చూడాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారి నుండి ఫిజికల్ గా సర్టిఫికెట్స్ ను త్వరగా సేకరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఎంపిక చేసిన పైలెట్ గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని వేగిరం చేయాలని అన్నారు. నిర్దేశిత విస్తీర్ణంలో మాత్రమే నిర్మాణాలు జరిగేలా చూడాలని, బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయిన ఇండ్ల ఫోటోలను ఆన్లైన్లో పొందుపరచాలని అన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి త్వరగా నిర్మించేలా చూడాలని అన్నారు. మిగతా గ్రామాలు మున్సిపాలిటీలలో దరఖాస్తుల రీ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ వేసవి కాలంలో గ్రామాలు మరియు పట్టణాలలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా నిర్దేశించుకున్న మాస్టర్ ప్లాన్ ప్రకారం త్రాగునీటి సరఫరా చేయాలని, సమస్య తలెత్తితే స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులతో సమస్యలను మీ స్థాయిలోనే పరిష్కరించాలని సమస్య మరీ పెద్దదైతే మా దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ నాగరాజమ్మ, డిపిఓ దేవకీదేవి, హౌసింగ్ పీడీ దామోదర్ రావు, డిటిసిపిఓ వందనం, డివిజనల్ పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాలు అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీచేయునైనది.

## రోడ్డుపై ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకునే నాథుడే లేడు

### ప్రజావాణిలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త సంపత్ ఉదయ్ కుమార్

జనత న్యూస్ బెజ్జంకి / గన్నేరువరం: గన్నేరువరం మండలంలోని గురుకుల కొండాపూర్ గ్రామంలోని ప్రధాన రోడ్ లో ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ భావి ప్రహరి గోడను రోడ్డు పనుల నిమిత్తం కాంట్రాక్టర్ తొలగించడం జరిగింది. పనులు పూర్తయినప్పటికీ మళ్లీ ఆ బావికి కంచె నిర్మించడంలో సదర్ కాంట్రాక్టర్ అలసత్వం వహించడంతో, తీవ్ర ప్రమాదం పొంచి ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై మండల ఉన్నతాధికారులకు, సదర్ కాంట్రాక్టర్ కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో, రాష్ట్ర యువజన నాయకుడు మరియు సామాజిక కార్యకర్త సంపత్ ఉదయ్ కుమార్ కరీంనగర్ లో జరిగిన ప్రజావాణిలో సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ భావులను పూడ్చివేసి, ఆ బావుల రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, లేనిపక్షంలో వాహనాదారులతో కలిసి రోడ్డుపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.






# హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్

### కొహెడలో 199.12 ఎకరాల్లో నిర్మించడానికి ప్రతిపాదనలు

**హైదరాబాద్, ఏప్రిల్7 :** తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న ఉద్యాన పంటలను దృష్టిలో ఉంచుకుని, అలాగే భవిష్యత్తులో పండ్ల ఎగుమతి, దిగుమతులకు తగ్గట్లు.. అత్యాధునిక సౌకర్యాలతో, అంతర్జాతీయ స్థాయిలో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్‌ను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. హైదరాబాద్ శివార్లలోని కొహెడలో రూ.1,901.17 కోట్లతో 199.12 ఎకరాల్లో అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ నిర్మించడానికి ప్రతిపాదనలు రెడీ అయ్యాయి. మార్కెటింగ్‌శాఖ డీటేయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్)ను రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం అనంతరం పనులు మొదలుకానున్నాయి. 1986లో హైదరాబాద్‌లోని కొత్తపేటలో 22 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు చేశారు. రద్దీ సమస్య దృష్ట్యా దాన్ని 2021లో కొహెడకు తరలించారు. తాత్కాలిక షెడ్లను నిర్మించగా వర్షాలు, గాలికి కూలిపోయాయి. దీంతో మార్కెట్‌ను బాటసింగారం హెచ్‌ఎండీఏ లాజిస్టిక్ పార్కులోకి మార్చారు. ఇప్పుడు కొహెడలో ఏకంగా 199 ఎకరాల్లో మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం నడుంబిగించింది. ప్రస్తుతం దిల్లీలో 100 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద పండ్ల మార్కెట్ ఉంది. కొహెడలో మార్కెట్ నిర్మాణం పూర్తి అయితే.. ఢిల్లీని మించి దేశంలోనే అతి పెద్ద ఫ్రూట్ మార్కెట్‌గా హైదరాబాద్ నిలుస్తుంది. 48.71 ఎకరాల్లో పండ్ల వ్యాపారానికి అవసరమైన మౌలిక వసతులను నిర్మిస్తారు. రోడ్ల కోసం 56.05 ఎకరాలు కేటాయించారు. టోల్‌గేట్, నాలా, గ్రామరోడ్డు వంటివాటికి 17.27 ఎకరాలు, పార్కింగ్ స్థలానికి 16.59 ఎకరాలు కేటాయిస్తారు. పూలు, డ్రైఫ్రూట్స్, పాడి, చేపలు, పౌల్ట్రీ, మాంసం, ఫ్రోజెన్, ప్యాక్డ్ బాటిల్ ఫుడ్స్ వంటి ఉత్పత్తులకు 10.98, కోల్డ్‌స్టోరేజీలకు 9.50 ఎకరాలు కేటాయించనున్నారు. వీటితో పాటు.. పండ్ల రిటైల్ జోన్, సామగ్రి నిల్వ, ప్రాథమిక శుద్ధి, వివిధ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, పరిపాలన భవనం, ప్రయోగశాలలు, విశ్రాంతిగృహాలు, అగ్నిమాపక, పోలీసుస్టేషన్, ఆరోగ్యకేంద్రం, దుకాణాల సముదాయం, ఘనవ్యర్థాల నిర్వహణ, విద్యుత్ సబ్‌స్టేషన్ వంటి నిర్మాణాలు చేపడతారు. వంద అడుగుల ఎత్తులో 19,375 చదరపు అడుగుల స్థలంలో నిర్మించే టవర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇందులో 4 అంతస్తులను వ్యాపార సంస్థలకు కేటాయిస్తారు. ఆరు హై-స్పీడ్ ప్యాసింజర్ లిఫ్టులు, హెలిప్యాడ్‌లు ఉంటాయి. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య, ఎగుమతి సంస్థలకు లీజుపై స్థలాలను కేటాయించనున్నారు. రూ.350 కోట్లను భూసేకరణకు వెచ్చిస్తున్నారు. రూ.1,694.74 కోట్లతో నిర్మాణ పనులు, ఐటీ సౌకర్యాలు కల్పిస్తారు.

# టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న మహిళా సంఘాలు



## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అవగాహన

**హైదరాబాద్, ఏప్రిల్ 7:** మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వ్యవసాయ సాగు విస్తరణలో పంట తెగుళ్లను నిర్మూలించే పద్ధతిలో మహిళా విభాగం ముందుకెళ్తుంది. డ్రోన్ల సహాయంతో పిచికారి చేస్తూ సేద్యానికి మహిళా మణులు వెన్నుదన్నుగా నిలిచే సమయం రానే వచ్చింది. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సంక్షేమ పథకం.. నమో డ్రోన్ దీదీ. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో అమలు కావడంతో విద్యావంతులైన డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్రోన్లతో పిచికారి చేసే శిక్షణ పొందుతూ సబ్సిడీల రూపంలో జీవన ఉపాధి పొందుతున్నారు. రైతులకు డ్వాక్రా మహిళలు అండగా నిలవనున్నారు. వ్యవసాయ పనుల్లో వారికి సాయంగా నిలిచి డ్రోన్ల సాయంతో పురుగు మందులు, ఎరువులు పిచికారి చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నమో డ్రోన్ దీదీ పథకంలో భాగంగా డ్వాక్రా మహిళలను వ్యవసాయ రంగంలో కూడా తీసుకొచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో ఈ పథకాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ పథకంతో విద్యావంతులైన మహిళలకు సబ్సిడీపై డ్రోన్లు అందించనున్నారు. వీటి నిర్వహణపై తొమ్మిది రోజులపాటు శిక్షణ ఇచ్చి వ్యవసాయ పనులు చేయిస్తారు. తొలి విడతగా జిల్లాలో ప్రతి మండలంలోని మూడు డ్వాక్రా గ్రూప్‌లలోని విద్యావంతుల్ని ఎంపిక చేస్తారు. వ్యవసాయ దిగుబడి వ్యయాన్ని తగ్గించడం, కూలీల సమస్యల అధిగమించడం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, మహిళలకు మారుతున్న టెక్నాలజికి అనుగుణంగా అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలన్న లక్ష్యంతో మహిళలకు ఈ బాధ్యతల్ని అప్పగిస్తున్నారు. దానికి అనుగుణంగా అధికారులు విద్యావంతులైన మహిళల్ని ఎంపిక చేసిన వారందరికీ శిక్షణ అందిస్తున్నారు. వ్యవసాయ రంగానికి ఉత్పత్తి వ్యయం పెరగడంతో రైతుకు గిట్టుబాటు ధర లభించడం లేదు. ఎక్కువ ఖర్చు కూలీలు, ఎరువులు, మందులకే సరిపోతుంది. వీటితో పాటు కొన్ని సమయాల్లో పొలాల్లో మందులు పిచికారి చేసేందుకు కూలీలు సైతం చిక్కడం లేదని రైతులే పిచికారి చేసుకుని అనారోగ్యం బారిన పడుతున్నారు. ఇటీవల వ్యవసాయ రంగంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం డ్రోన్లను తయారు చేసి వాటిని రైతులకు అందించి ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని భావించింది. దానికి అనుగుణంగా నమో డ్రోన్ దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిన కూటమి ప్రభుత్వం బయట వ్యక్తులకు కాకుండా మహిళల్ని వ్యవసాయ రంగానికి తీసుకొచ్చి వారికి జీవనోపాధి అవకాశాలు పెంచాలని భావించి ఈ బాధ్యతల్ని డ్వాక్రా మహిళలకు అప్పగిస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని ప్రభుత్వం ఆలోచించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇక మహిళలకు అందించే డ్రోన్ల ఖరీదు రూ.10లక్షలు విలువ చేస్తుంది.. వీటిలో మహిళలు కేవలం 20శాతం చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన 80శాతం ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తుందని అంటే రూ. పది లక్షల్లో మహిళలు రెండు లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. మిగిలిన రూ.8లక్షలు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని దాన్ని తిరిగి చెల్లించనవసరం లేదు అన్నారు. ఇక వీటిని ఎలా ఆపరేట్ చేయాలన్న దానిపై మహిళలకు ఆందోల్ జోగిపేట పట్టణంలోని మహిళా సమైక్యా భవనంలో 9 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వీరికి డ్రోన్లు ఏ విధంగా అమర్చాలి వాటిలో వచ్చే చిన్న చిన్న సాంకేతిక సమస్యలపై అవగాహన కల్పిస్తారు. ఇక రసాయనాలు, పురుగు మందుల్ని ఏ విధంగా కలిసి డ్రోన్లకు అమర్చాలి, వాటిని రిమోట్ కంట్రోల్ ద్వారా ఏ విధంగా ఆపరేట్‌పై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారు.

# విఫల విపక్షంగా కాంగ్రెస్ పార్టీ

### ప్రధాన సమస్యలపై కానరాని చిత్తశుద్ధి.. పార్లమెంటులో నిలదీయలేకపోతున్న వైనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 :** ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఎంతసేపు రాజ్యాంగ ప్రతిని పట్టుకుని రాహుల్ మాట్లాడడం తప్ప ప్రధాన సమస్యలపై నిర్మాణాత్మక చర్యలకు పూనుకోవడం లేదు. అలాగే వక్ఫ్ చట్టం లోని మంచి చెడులపై మాట్లాడలేకపోయారు. అందుకే ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నా... ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకించారు. అందుకే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ప్రధాన సమస్యలను పార్లమెంటులో చర్చించడంలో కాంగ్రెస్ విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహించలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీకిచెక్ పెట్టకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీకి బలం తక్కువున్నా ఏమీ చేయలేక పోతున్నారు. ప్రతిపక్షాల అనైక్యత అవినీతి కారణంగా మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించ వచ్చు. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుం టున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉ న్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

### పేరుకే మల్లికార్జున ఖర్గే నాయకత్వం

### వ్యవహారాలన్నీ రాహుల్ కనుసన్నల్లోనే



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 7 :** కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. దళితనేత మల్లికార్జు ఖర్గే కేవలం పేరుకే అధ్యక్షుడు. విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేరు. రాహుల్ కోటరఈ చెప్పినట్లుగా నడుచుకోవాల్సిందే. దీనికితోడు వయసు మీదపడడంతో పెద్దగా ఉత్సాహంగా కనిపించడం లేదు. అందుకే రాహుల్ స్థానంలో రాగలిగిన బలమైన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నా చెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమ-రుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగయితే ప్రాంతీయ పార్టీలను తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ బలపడడం కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచన రాహుల్ ఉన్నట్లుగా కనిపించడం లేదు. గ్రూపులను ప్రోత్సహిస్తున్నారు. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

## సన్‌రైజర్స్ ఐపీఎల్ 2025

# ట్రోఫీ చేజారినట్టే!



ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ పాత్ర దయనీయంగా మారింది. ఏ చిన్న జట్టు అయినా కూడా సన్‌రైజర్స్ పై సులువుగా గెలిచేయొచ్చు అనేలా రీతిలో ఆరెంజ్ ఆర్మీ చెడ్డ పేరు తెచ్చుకుంటోంది. ఐదో మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓడిపోయి నాలుగో ఓటమిని ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో తన చివరి స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగిన అతి తక్కువ సాధారణ స్కోర్‌ను కాపాడుకోలేక గుజరాత్‌కు మ్యాచ్‌ను అప్పగించింది. 7 వికెట్ల తేడాతో అత్యంత సులువుగా గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ను వశం చేసుకుంది. 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేయగా.. గుజరాత్ టైటాన్స్ 3 వికెట్ల నష్టానికి 16.4 ఓవర్లలో లక్ష్యం చేధించింది.టాస్ ఓడిపోయి బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ తన సొంతగడ్డపై భారీ స్కోర్ చేయలేక పోవడం గమనార్హం. గతంలో అత్యంత భారీ స్కోర్లు నమోదు చేసిన స్టేడియంలోనే 152 పరుగులు నమోదు చేసింది. అది 8 వికెట్లు కోల్పోయి చేయడం ఇదే తొలి సారి కావొచ్చు. ఈసారి టాపార్డర్లు చేతులెత్తేయ కుండా అతి తక్కువ పరుగులు సాధించారు. నితీశ్ కుమార్ రెడ్డి చేసిన 31 పరుగులు అత్యధిక స్కోర్ కావడం విశేషం. అభిషేక్ శర్మ (18), ట్రావిస్ హెడ్ (8), ఇషాన్ కిషన్ (17), హెన్రిచ్ క్లాసెన్ (27), అనికేత్ వర్మ (18), పాట్ కమిన్స్ (22లి), షమీ (6) ఇలా పరుగులు చేశారు. గుజరాత్ బౌలింగ్ అద్భుతంగా వేసింది. మరోసారి మహ్మద్ సిరాజ్ బంతితో దుమ్మురేపాడు. నాలుగు వికెట్లు తీసి సన్‌రైజర్స్ బ్యాటర్లను వెంటవెంటనే మైదానం నుంచి సిరాజ్ మియా పంపించి వేశాడు. ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ తలా రెండు వికెట్లు తీశారు.సన్‌రైజర్స్ విధించిన తక్కువ లక్ష్యాన్ని గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు సునాయాసంగా చేధించారు. 16.4 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. జోస్ బట్లర్ డకౌట్ కాగా.. సాయి సుదర్శన్ ఐదు పరుగులకే పరిమితమైన వేళ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెచ్చిపోయి ఆడాడు. 43 బంతుల్లో 61 పరుగులు చేసి మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం 9 ఫోర్లు బాదాడు. గిల్‌కు జత కట్టిన వాషింగ్టన్ సుందర్ అద్భుత ప్రదర్శన చేసి అర్ధ శతకానికి ఒక్క పరుగు దూరంలో నిలిచాడు. రూథర్ ఫోర్డ్ (35) పరుగులతో రాణించడంతో టైటాన్స్ విజయం సాధించింది. బ్యాటర్లు చేసిన తక్కువ స్కోర్‌ను సన్‌రైజర్స్ బౌలర్లు కాపాడలేకపోగా.. మ్యాచ్‌ను ముందే అప్పగించేశారు. సీనియర్ బౌలర్ మహ్మద్ షమీ 2 వికెట్లతో పర్వాలేదనిపించగా.. పాట్ కమిన్స్ ఒక వికెట్ తీశారు. మిగతా బౌలర్లు వేశామంటే వేశామన్నట్టు వారి ప్రదర్శన ఉంది. బ్యాటర్లు.. బౌలర్లు విఫలమవడంతో నాలుగో మ్యాచ్‌ను కూడా ఇచ్చేసుకుని పాయింట్ల పట్టికలో చివరి స్థానాన్ని సన్‌రైజర్స్ సభ్యులు పదిలం చేసుకున్నారు.తొలి మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినా జట్టు ఇది అని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సందేహాలు వస్తున్నాయి. తొలి మ్యాచ్‌లో భారీ స్కోర్ చేయడమే కాకుండా ఆ మ్యాచ్‌ను గెలవడంతో ఈసారి కూడా మళ్లీ ఆరెంజ్ ఆర్మీ ఫైనల్ దాకా వెళ్తుందని అందరూ ఊహించారు. ప్రత్యర్థి జట్లు కూడా బెంబేలెత్తిపోయాయి. అనంతరం ఏం జరిగిందో ఏమిటో తెలియదు కానీ అనంతరం జరిగిన ప్రతి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోతుంది. జట్టుతో సంబంధం లేకుండా ఆడిన ప్రతి మ్యాచ్ ఓడిపోవడం సన్‌రైజర్స్ అభిమానులకే కాదు ప్రతి క్రికెట్ అభిమానికి విస్తుగొలుపుతోంది. బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు అన్నింట్లో సమష్టి వైఫల్యంతో వరుస మ్యాచ్‌లు కోల్పోతోంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ సెమీస్‌కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కష్టంగా కనిపిస్తోంది. రానున్న మ్యాచ్‌ల్లో దాదాపుగా అన్ని గెలిస్తే తప్ప అవకాశం లేదు. మరి తదుపరి మ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలాంటి ప్రదర్శన చేస్తుందో వేచి చూడాలి.



### నోట్‌బుక్ సంబరాలపై

# కాంట్రవర్సీ!

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ రాఠి ఈ ఐపీఎల్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడగా, అందులో రెండుసార్లు జరిమానాకు గురయ్యాడు. వరుసగా పంజాబ్, ముంబయితో మ్యాచ్?ల్లో అతడు వికెట్ తీసిన తర్వాత నోట్?బుక్ సంబరాలు చేసుకోవడం కాంట్రవర్సీ అయ్యింది. అతడు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్? ఉల్లంఘించాడని భావించిన అడ్వైజరీ కమిటీ తొలిసారి 25శాతం, రెండోసారి 50శాతం మ్యాచ్? ఫీజులో కోత విధించింది. అయితే ఇలా సంబరాలు చేసుకోవడంపై దిగ్వేశ్ స్పందిస్తూ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మంగళవారం లఖ్‌నవూ తలపడనుంది. ఈక్రమంలో రిషభ్ పంత్, సునీల్ నరైన్, నికోలస్ పూరన్‌తో కలిసి రాఠి సంభాషణ వీడియోను కేకేఆర్ షేర్ చేసింది. ఇందులో దిగ్వేశ్ రాఠి తన సంబరాలపై వచ్చిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. బౌలింగ్‌లో తన మార్గదర్శి సునీల్ నరైన్ అని ఇప్పటికే దిగ్వేశ్ రాఠి వెల్లడించింది. సునీల్ నరైన్‌కు దిగ్వేశ్ రాఠిని నికోలస్ పూరన్ పరిచయం చేశాడు. అనంతరం పూరన్ మాట్లాడుతూ 'ఇప్పుడు నాకొక విషయం చెప్పాలి. అతడు (నరైన్) సంబరాలు చేసుకోడు. మరి నువ్వు ఎందుకు చేసుకుంటున్నావు?' అని అడిగాడు. దానికి స్పందిస్తూ 'నేను దిల్లీ నుంచి వచ్చాను' అని రాఠి సమాధానం ఇచ్చాడు. ఇక విరాట్ కోహ్లీ కూడా దిల్లీకి చెందిన క్రికెటరే. గతంలో విండీస్‌పై కోహ్లీ కూడా ఇలా 'సంతకం' సంబరాలు చేసుకున్నాడు. ఇప్పుడు కోహ్లీ బాటలోనే తాను అన్నట్లుగా రాఠి సమాధానం ఇవ్వడం విశేషం. ఈ రిప్లయ్‌కు ముగ్గురూ నవ్వులు చిందించారు. అనంతరం పంత్ మాట్లాడుతూ 'రాఠి టికెట్ కలెక్టర్. నరైన్ వికెట్ కలెక్టర్. కాబట్టి, దిగ్వేశ్ చెక్కులు రాస్తూ ఉంటాడు' అని వ్యాఖ్యానించాడు. ఈ వీడియోను షేర్ చేసిన కేకేఆర్ 'చివరికి నీ ఐడల్ క్రికెటర్‌ను కలిశావు' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇక గతేడాది జరిగిన మెగావేలంలో దిగ్వేశ్? రాఠిను లఖ్?నవూ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది.



## ఇషాంత్ శర్మకు

# భారీ జరిమానా!

గుజరాత్ టైటాన్స్ పేసర్ ఇషాంత్ శర్మకు షాక్ తగిలింది. క్రీడా పరికరాలను అవమానించినందుకు గానూ ఇషాంత్?కు మ్యాచ్ ఫీజులో 25శాతం జరిమానా విధించింది ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ. అలాగే ఓ డీమెరిట్ పాయింట్?ను కేటాయించింది. ఆదివారం సన్?రైజర్స్ హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఇషాంత్ శర్మ ఉల్లంఘించినట్లు బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. "ఇషాంత్ శర్మ ఐపీఎల్?లోని ఆర్టికల్ 2.2 ప్రకారం లెవల్ 1 తప్పును అంగీకరించాడు. లెవల్ 1 ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకుగానూ మ్యాచ్ రిఫరీ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు" అని బీసీసీఐ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.కాగా, ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.2 ప్రకారం మ్యాచ్ సమయంలో క్రికెట్ పరికరాలు లేదా దుస్తులు, గ్రౌండ్ పరికరాలు దుర్వినియోగం చేసినవారికి జరిమానా విధిస్తారు. సాధారణ క్రికెట్ చర్యలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా వికెట్లను కొట్టడం, తన్నడం, యాడ్ బోర్డులు, బౌండరీ కంచెలు, డ్రెస్సింగ్ రూమ్ తలుపులు, అద్దాలు, కిటికీలు, ఇతర ఫిక్చర్లులకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఈ విధమైన చర్యలు తీసుకుంటారు.కాగా, ఇషాంత్ శర్మను గుజరాత్ టైటాన్స్ ఐపీఎల్ మెగావేలంలో రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది. అయితే హైదరాబాద్?తో జరిగిన మ్యాచ్?లో ఇషాంత్ భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. నాలుగు ఓవర్లలో 53 పరుగులు ఇచ్చేశాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.కాగా, ఐపీఎల్?లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్?ను గుజరాత్ టైటాన్స్ చిత్తు చేసింది. ఎస్ఆర్ హైచ్? నిర్దేశించిన 153 పరుగులు లక్ష్యాన్ని 3

# ఆర్‌సీబీ ఉత్కంఠ విజయం

## కృనాల్ నాలుగు వికెట్లతో విజృంభణ

## కోహ్లీ, రజత్ హాఫ్ సెంచరీలు



ముంబై: ఐపీఎల్‌లో మరో ఉత్కంఠ పోరు అభిమానులను ఊపేసింది. ఫ్యాన్స్‌ను మునివేళ్లపై నిలబెడుతూ ఆఖరి వరకు నువ్వానేనా అన్నట్లు సాగిన పోరులో ముంబై ఇండియన్స్‌పై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)దే పైచేయి అయ్యింది. సోమవారం వాంఖడేలో జరిగిన హోరాహోరీ పోరులో ఆర్‌సీబీ 12 పరుగుల తేడాతో ముంబైపై అద్భుత విజయం సాధించింది. తొలుత విరాట్ కోహ్లీ(42 బంతుల్లో 67, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ రజత్ పటీదార్ (32 బంతుల్లో 64, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) సమయోచిత ఇన్నింగ్స్‌లకు తోడు ఆఖర్లో జితేశ్ శర్మ (19 బంతుల్లో 40 నాటౌట్, 2 ఫోర్లు, 4 సిక్సర్లు) మెరుపులతో మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 221 పరుగుల భారీ స్కోరు చేసింది.

ఆర్‌సీబీ బ్యాటర్ల ధాటికి ముంబై బౌలర్లు సొంత వేదికలో ఘోరంగా విఫలమయ్యారు. గాయంతో మూడు నెలల విరామం తర్వాత ఫీల్డ్‌లోకి వచ్చిన బుమ్రా(0/29) వికెట్లు తీయకపోయినా ఆకట్టుకున్నాడు. రికార్డు ఛేదనలో ముంబై 20 ఓవర్లు ముగిసేసరికి 209/9 స్కోరు చేసింది. తిలక్‌వర్మ(56), హార్దిక్ పాండ్యా(42) పోరాడినా ఫలితం లేకపోయింది. కృనాల్ పాండ్యాకు నాలుగు వికెట్లు దక్కాయి.

**ముంబై పోరాడినా:**

కొండంత లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై ఇన్నింగ్స్ ధాటిగానే మొదలైంది. పవర్ ప్లేలో వేగంగా ఆడట్లేదన్న విమ-ర్శలెదుర్కున్న రోహిత్ (9 బంతుల్లో 17, 2 ఫోర్లు, 1 సిక్స్).. 6, 4, 4తో ఇన్నింగ్స్‌ను జోష్‌తోనే ఆరంభించాడు. యష్ దయాల్ రెండో ఓవర్లో రెండు బౌండరీలు సాధించిన హిట్‌మ్యాన్.. ఇన్‌స్వింగర్‌గా వేసిన నాలుగో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. భువీ బౌలింగ్‌లో రెండు ఫోర్లు కొట్టిన రికెల్టన్ (17).. హెజిల్‌వుడ్ ఓవర్లో వికెట్ల ముందు బలయ్యాడు.

ఈ క్రమంలో విల్ జాక్స్ (18 బంతుల్లో 22, 2 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (26 బంతుల్లో 28, 5 ఫోర్లు) ఇన్నింగ్స్‌ను పునర్నిర్మించారు. మూడో వికెట్‌కు ఈ జోడీ 41 పరుగులు జతచేసింది. కానీ ఆశించిన స్థాయిలో వేగంగా ఆడకపోయిన ఈ ద్వయం రెండు ఓవర్ల వ్యవధిలో పెవిలియన్ చేరింది. చివరి 8 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 124 పరుగులు అవసరమనగా%ా% సుయాన్ష్ 13వ ఓవర్లో తిలక్ 6, 4, 4తో 17 పరుగులు రాబట్టాడు. హెజిల్‌వుడ్ మరుసటి ఓవర్లో హార్దిక్.. 6, 4, 6, 4 బాదడంతో ముంబైలో గెలుపుపై ఆశలు చిగురించాయి. అదే జోష్‌ను ఆఖరి వరకు కొనసాగించినా కృనాల్ ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి ముంబైకి ఓటమి వైపు నిలిపాడు.

**కోహ్లీ కేక..**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన బెంగళూరుకు మొదటి ఓవర్ రెండో బంతికే తొలి దెబ్బ తగిలింది. తొలి ఓవర్లలో వికెట్లు తీయడం అలవాటుగా మార్చుకున్న ట్రెంట్ బౌల్ట్ (2020 సీజన్ నుంచి ఫస్ట్ ఓవర్‌లో బౌలింగ్ చేస్తూ అతడు తీసిన వికెట్లు-31).. రెండో బంతికే ఫిల్ సాల్ట్ (4)ను క్లీన్‌బౌల్డ్ చేశాడు. కానీ



ఆ ఆనందం ముంబైకి ఎక్కువసేపు నిలువలేదు. పడిక్కల్ (22 బంతుల్లో 37, 2 ఫోర్లు, 3 సిక్సర్లు)తో జతకలిసిన కోహ్లీ.. బెంగళూరు స్కోరుబోర్డును పరుగులు పెట్టించాడు.

బౌల్ట్ 3వ ఓవర్లో మూడో బంతికి బ్యాక్‌వర్డ్ స్కేర్ లెగ్ దిశగా పడిక్కల్ భారీ సిక్సర్ బాదాడు. బుమ్రాకు కోహ్లీ సిక్సర్‌తో స్వాగతం పలికాడు. విల్ జాక్స్ 5వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టడంతో 5 ఓవర్లకే ఆర్‌సీబీ స్కోరు 50 పరుగుల మార్కును దాటింది. చాహర్ 6వ ఓవర్లో పడిక్కల్.. 6, 6, 4 బాదడంతో మ్యాచ్‌లో హార్దిక్ మళ్లీ అతడికి బంతినిచ్చే సాహసం చేయలేదు. స్లాగ్‌స్వీప్‌తో సిక్సర్‌గా మలిచిన కోహ్లీ.. 29 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తిచేశాడు. కానీ అదే ఓవర్లో పడిక్కల్ ఔట్ కావడంతో 91 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

**రజత్, జితేశ్ రచ్చ రచ్చ**

పడిక్కల్ స్థానంలో వచ్చిన సారథి పటీదార్.. క్రీజులో కుదు-రుకునేదాకా ఆచితూచి ఆడాడు. తానెదుర్కున్న తొలి 10 బంతుల్లో రజత్ చేసినవి 8 పరుగులే. కానీ హార్దిక్ 13వ ఓవర్ నుంచి రజత్ గేర్ మార్చాడు. ఆ ఓవర్లో రెండు బౌండరీలు రాబట్టిన అతడు.. శాంట్నర్ 14వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదాడు. కానీ కోహ్లీ.. హార్దిక్ 15వ ఓవర్లో డీప్ స్కేర్ వద్ద నమకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇదే ఓవర్లో లివింగ్‌స్టన్ బుమ్రా చేతికి చిక్కాడు. కానీ రజత్‌కు జితేశ్ జతకలవడంతో ముంబై బౌలర్లు బెంబేలెత్తిపోయారు. బౌల్ట్ 16వ ఓవర్లో జితేశ్.. 4,6 బాదగా రజత్ ఓ బౌండరీతో 18 పరుగులొచ్చాయి. ఇక హార్దిక్ 17వ ఓవర్లో అయితే ఈ ఇద్దరూ.. 23 పరుగులు పిండుకున్నారు. ఈ ద్వయం ఐదో వికెట్‌కు 27 బంతుల్లోనే 69 పరుగులు జోడించింది. చివరి నాలుగు ఓవర్లలో బెంగళూరు 70 పరుగులు పిండుకుంది.

**కోహ్లీ 13 వేలు**

ఈ మ్యాచ్‌లో 17 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్దకు చేరగానే కోహ్లీ టీ20 ఫార్మాట్‌లో 13వేల పరుగుల మైలురాయిని అధిగమించాడు. భారత్ నుంచి ఈ జాబితాలో చోటు దక్కించుకున్న తొలి క్రికెటర్‌గా కోహ్లీ రికార్డులకెక్కాడు. ఈ క్రమంలో కోహ్లీ 9 శతకాలు, 98 అర్ధ సెంచరీలు నమోదు చేయడం విశేషం. 386 ఇన్నింగ్స్‌లో ఈ ఘనత సాధించిన కోహ్లీ ఓవరాల్‌గా ఐదో స్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్ (14,562), అలెక్స్ హేల్స్ (13,610), షోయబ్ మాలిక్ (13,557), కీరన్ పొలార్డ్ (13,537) కోహ్లీ కంటే ముందున్నారు.


**సంక్షిప్త స్కోర్లు:**

బెంగళూరు: 20 ఓవర్లలో 221/5 (కోహ్లీ 67, రజత్ 64, బౌల్ట్ 2/57, హార్దిక్ 2/45)

ముంబై: 20 ఓవర్లలో 209/9 (తిలక్ 56, హార్దిక్ 42, కృనాల్ 4/45, హాజిల్‌వుడ్ 2/37)

## త్వరలోనే అఖిల్ పెళ్లి డేట్ అనౌన్స్‌మెంట్..?





అక్కినేని మూడో తరం వారసుడు అఖిల్ సినిమాల సంగతేమో కాని పెళ్లి వార్తలతో వార్తలలో వస్తున్నాడు. కొద్ది రోజుల క్రితం జైనబ్ రవ్జీతో నిశ్చితార్థం జరుపుకున్నారు. అయితే పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుండగా, దానిపై మాత్రం క్లారిటీ ఇవ్వడం లేదు. వీలైనంత తొందరలనే ఈ జంట పెళ్లి పీటలు ఎక్కనున్నట్టు తెలుస్తుంది. అయితే రీసెంట్‌గా అఖిల్, జైనాబ్ ఇద్దరూ జంటగా హైదరాబాద్ విమానాశ్రయంలో కనిపించారు. ఎయిర్ పోర్టులో ఒకరి చేయి ఒకరు పట్టుకుని నడుచుకుంటూ వెళుతున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. వీరిని ఇలా చూసిన నెటిజన్స్ పెళ్లి కళ వచ్చేసింది అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఈ జంట చాలా చూడముచ్చటగా ఉందని, పెళ్లి పనులలో వారు బిజీగా ఉన్నారేమో అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు కాబోయే భార్యతో కలిసి బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం టూర్ వేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ నెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో స్పెషల్‌గా పుట్టినరోజు వేడుకలు జరుపుకొనేందుకే ఇద్దరు మంచి ప్లేస్‌కి వెళుతున్నారేమో అని, ఇదే అఖిల్ లాస్ట్ బ్యాచిలర్ బర్త్ డే పార్టీ అవుతుందేమో అని క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. గతంలో అఖిల్ ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరుపుకున్న విషయం తెలిసిందే. తనని పెళ్లి చేసుకుంటాడు అనుకునే లోపు వారిద్దరు బ్రేకప్ చెప్పుకున్నారు. ఇక అఖిల్ చివరిసారిగా ఏజెంట్ చిత్రంతో ఆడియన్స్‌ని అలరించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఇక అఖిల్ కొత్త ప్రాజెక్ట్ ఏంటనేది ఇప్పటి వరకు తెలియజేయలేదు. అయితే అఖిల్ బర్త్ డే సందర్భంగా అప్ డేట్ రానుందని పోస్ట్ పెట్టారు నిర్మాత నాగవంశీ. 'వినరో భాగ్యము విష్ణుకథ' ఫేమ్ మురళీ కిషోర్ అబ్బూరు ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. అఖిల్ బర్త్ డే సందర్భంగా ఈ నెల 8న అధికారిక ప్రకటన రాబోతోంది. అదే రోజున ఫస్ట్ లుక్ కూడా రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రానికి 'లెనిన్' అనే టైటిల్ ఫిక్స్ చేసినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. గ్రామీణ బ్యాక్ డ్రాప్‌లో యాక్షన్ డ్రామాగా ఈ చిత్రం రూపొందనుందని సమాచారం. ఇందులో శ్రీలీల కథానాయిక అని అంటున్నారు.

## ఒమన్‌లో విజయ్, రష్మిక ఎంజాయ్


గత కొద్ది రోజులుగా విజయ్ దేవరకొండ-రష్మికల రిలేషన్ షిప్ గురించి ఎన్నో వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాని దానికి వారు సరైన క్లారిటీ ఇవ్వడం లేదు. ఓ రకంగా దోబూచులాడుతున్నారు. ఫెస్టివల్స్ ని కలిసే సెలబ్రేట్ చేసుకుంటున్నారు. వెకేషన్స్‌కి కలిసే వెళుతున్నారు. ఇద్దరిలో ఎవరి బర్త్ డే అయిన కూడా ఏదో వెకేషన్‌కి వెళ్లి అక్కడే కలిసి చేసుకుంటున్నారు. అయితే ఏప్రిల్ 5న రష్మిక బర్త్ డే కాగా, ఆమె తన బర్త్ డే సెలబ్రేషన్స్ కోసం ఒమన్ వెళ్లారు. అక్కడ దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది 'విజయ్ దేవరకొండ ఎక్కడ?' అంటూ కామెంట్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ తన సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు షేర్ చేయడంతో ఇద్దరు కలిసే ఉన్నారనే చర్చ మొదలైంది. విజయ్ దేవరకొండ అండ్ రష్మిక ఇద్దరు విడివిడిగా ఒమన్ వెళ్లినట్టు తెలుస్తుంది. రష్మిక కంటే ఒక్క రోజు ముందు ముంబై నుంచి విజయ్ దేవరకొండ ఒమన్‌కి బయలుదేరాడు. ఆ తర్వాత రోజు నేషనల్ క్రష్ రష్మిక వెళ్ళింది. ఇద్దరు ఒకే చోటకు వెళ్లారనే సంగతి ఆడియన్స్ అందరికీ అర్ధమవుతుంది. మొదట రష్మిక మందన్నా పంచుకున్న ఫొటోలలో ఆమె సముద్రపు ఒడ్డున బోట్‌లో విందు ఆరగిస్తుంది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ సముద్ర తీరంలో గుర్రపు స్వారీ చేస్తున్న ఫోటోలను, నడుస్తున్న ఫోటోలను విడుదల చేశారు. అవి చూసాక ఇద్దరు ఒకే చోట ఉన్నారని నెటిజన్స్ భావిస్తున్నారు. తమ ప్రేమ గురించి విజయ్ దేవరకొండ ఇలా క్లూ ఇచ్చాడని, వీలైనంత తొందరలోనే వారి రిలేషన్ షిప్‌కి సంబంధించి పూర్తి క్లారిటీ అయితే వస్తుందని నెటిజన్స్ అంటున్నారు. సినిమాల విషయానికి వస్తే విజయ్ దేవరకొండ హీరోగా జెర్సీ మళ్ళీరావా సినిమాల ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో 'కింగ్‌డమ్ చిత్రం రూపొందుతుంది. కొద్ది రోజుల క్రితం సినిమాకి సంబంధించిన టీజర్ విడుదల కాగా, ఇది సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ సారి విజయ్ దేవరకొండ ఎలాగైన పాన్ ఇండియా హిట్ కొట్టడం కన్ఫర్మ్ అని ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇక చివరిగా సికందర్ చిత్రంతో పలకరించిన రష్మిక ఇప్పుడు నటుడు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో 'ది గర్ల్ ఫ్రెండ్' చేస్తున్నారు.





## ఏజ్‌గ్యాప్‌పై కౌంటరిచ్చిన మాళవిక

మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రస్తుతం హృదయపూర్వం చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మాళవిక మోహనన్ కథానాయికగా నటిస్తుంది. సత్యన్ అంతికాడ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ మొదటి షెడ్యూల్ పూర్తయినట్లు ప్రకటిస్తూ మాళవిక మోహనన్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీంత ఆమె పోస్ట్ పై నెటిజన్స్ ట్రోల్స్ చేశారు. మోహన్‌లాల్, మాళవిక మధ్య వయస్సు వ్యత్యాసం గురించి కామెంట్స్ చేశారు. దీంతో తన గురించి వచ్చిన నెగిటివ్ కామెంట్స్ పై మాళవిక తీవ్రంగా స్పందించింది. "నువ్వు ఇలా మనుషులను ఎలా తూకం వేస్తావో తెలుసా?" అంటూ కౌంటరిచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరలవుతుంది. మాళవిక మోహనన్, నటుడు మోహన్ లాల్ తో కలిసి సినిమా సెట్స్ పై ఫోటోస్ పంచుకుంది. మోహన్‌లాల్ సర్ సత్యన్ సర్ వంటి ప్రముఖుల నుండి నేను చాలా నేర్చుకున్నాను. సినిమాలో వాళ్ళు మ్యాజిక్ చేసే విధానం నన్ను ఆకట్టుకుంది అంటూ రాసుకొచ్చింది. చాలా ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేశానని, తెక్కడిలోని అందమైన కొండలు, తేయాకు తోటలలో సంతోషంగా ఒక నెల గడిపానని తెలిపింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ప్రభాస్ సరసన రాజాసాబ్ చిత్రంలో నటిస్తుంది.





## 'ఉప్పెన' బ్యూటీకి టాలీవుడ్ సెకెండ్ ఛాన్స్!

నేచురల్ స్టార్ నాని ప్యారడైజ్ ఆన్ సెట్స్ కి వెళ్లకుండా గ్లింప్స్ తో ఏ రేంజ్ లో షేక్ చేస్తోందో తెలిసిందే. నాని మాస్ లుక్....గ్లింప్స్ తో అంచనాలు తారా స్థాయికి చేరిపోయాయి. శ్రీకాంత్ ఓదెల నాని ని ఎలా చూపించబోతున్నాడు? అన్న ఆసక్తి అంతకంతకు పెరిగిపోతుంది. అయితే ఇందులో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంతవరకూ క్లారిటీ లేదు. ఫోకస్ అంతా నాని రోల్ వైపు ఉండటంతో ఇప్పటి వరకూ ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. చిత్రీకరణ మొదలవుతోన్న నేపథ్యంలో హీరోయిన్ పై ఆసక్తి మొదలైంది. ఈ నేపథ్యంలో నానికి జోడీగా చాక్లెట్ బ్యూటీ కృతిశెట్టిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ రాసిన పాత్రకు కృతిశెట్టి పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందట. దీంతో ఆమె ఎంట్రీ దాదాపు ఖాయమైనట్లే తెలుస్తోంది. కృతిశెట్టికిది గొప్ప అవకాశమనే చెప్పాలి.%-% ఉప్పెన%-% తర్వాత అమ్మడు కొన్ని సినిమాలు చేసినా కలిసి రాలేదు. దీంతో కోలీవుడ్ కి వెళ్లిపోయింది. అక్కడా పరిస్థితి నత్త నడకనే సాగుతోంది. టాలీవుడ్ లో ప్రయత్నాలు చేస్తున్నా రావడం లేదు. సరిగ్గా ఇలాంటి టైమ్ లో ప్యారడైజ్ లో శ్రీకాంత్ ఛాన్స్ ఇవ్వడం ఇంట్రెస్టింగ్ గా మారింది. కృతి శెట్టి మంచి పెర్ఫార్మర్ అని తొలి సినిమా 'ఉప్పెన'తోనే ప్రూవ్ చేసింది. కానీ కాలం కలిసి రాకపోవడంతో స్టార్ లీగ్ లో చేరలేకపోయింది. కానీ ఇప్పుడా సెకెండ్ ఛాన్స్ మళ్లీ వచ్చింది. భారీ హైప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ అందుకున్న నేపథ్యంలో కృతి పేరు టాలీవుడ్ లో మళ్లీ మారు మ్రోగుతోంది. ఈ సినిమా లైన్ లో ఉండగా కొత్త అవకాశాలు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం కోలీవుడ్ లో మూడు సినిమాలు చేస్తోంది. మూడు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. ఇంతలోనే టాలీవుడ్ ఛాన్స్ తలుపు తట్టింది.

## బేబీ హీరోయిన్‌కు ఆఫర్లు

బేబీ సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలో స్టార్ డమ్ సంపాదించుకుంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ చిత్రంలో నటిస్తుంది ఈ వయ్యారి. ఈ మూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలకానుంది. ఈ క్రమంలోనే జాక్ మూవీ ప్రమోషన్లలో భాగంగా సిద్ధు, వైష్ణవి ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల భీమవరంలోని విష్ణు కాలేజీలో నిర్వహించిన ఈవెంట్లో జాక్ చిత్రయూనిట్ సందడి చేసింది. ఈ కార్యక్రమంలో అక్కడి విద్యార్థులతో సిద్దు, వైష్ణవి ఇంట్రాక్ట్ అయ్యారు. అక్కడి స్టూడెంట్స్ చేసిన అల్లరి, డ్యాన్సులు చూసి మురిసిపోయారు. ఈ క్రమంలోనే స్టేజ్ మీద వైష్ణవి మాట్లాడుతూ స్టూడెంట్ లైఫ్, కాలేజీ జీవితం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. అదే సమయంలో భీమవరంలో అని మర్చిపోయి రాజమండ్రి అనేసింది. ప్రస్తుతం జాక్ సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉంది హీరోయిన్ వైష్ణవి చైతన్య. కొన్ని రోజులుగా హీరో సిద్ధు జొన్నలగడ్డతో కలిసి పలు ఇంటర్వ్యూలు, ఈవెంట్లలో పాల్గొంటుంది. తాజాగా భీమవరంలో జరిగన ఈవెంట్లో పాల్గొన్న ఈ బ్యూటీ ఆ ఊరు పేరునే మర్చిపోయింది. దీంతో ఆమెకు హీరో సిద్ధు జొన్నలగడ్డ సాయం చేశారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com